పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పలు గ్రామాల్లో ముస్తాబు కార్యక్రమం.

గ్రామ ముస్తాబు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్.మన్యం జిల్లా కలెక్టర్.





**గుమ్మలక్ష్మీపురం మార్చి 24 పెన్ పవర్.**మండలంలో కురాసింగి,వప్పంగి,పి.ఆమిటి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామ ముస్తాబు,స్కూల్ ముస్తాబు కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఒకురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మరియు మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మొదట కురాసింగి గ్రామంలో నిర్వహించిన స్కూల్ ముస్తాబు,గ్రామ ముస్తాబు కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడి పాఠశాల,అంగన్వాడీ కేంద్రం మరియు గ్రామాన్ని పరిశుభ్రంగా,అందంగా తీర్చిదిద్దిన గ్రామస్తులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు.గ్రామస్థులు మేళతాళాలతో,గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యే, కు కలెక్టర్ కు ఘనంగా ఆహ్వానించారు.గ్రామంలో వెదురుతో ఏర్పాటు చేసిన వివిధ కళాకృతులను పరిశీలించిన ఎమ్మెల్యే గ్రామస్తుల ప్రతిభను ప్రశంసించారు.ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలు కూడా అందంగా తీర్చిదిద్దాలని ఆమె సూచించారు.అనంతరం వప్పంగి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్కూల్ ముస్తాబు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు.తరువాత పి.ఆమిటి గ్రామంలో నిర్వహించిన గ్రామ ముస్తాబు కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి,సబ్ కలెక్టర్ వైశాలి,ఐసీడీఎస్ పీడీ కనకదుర్గ,అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజోరు తేజోవతి,ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ,ఏఎంసీ చైర్‌పర్సన్ కద్రక కళావతి,మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,రాష్ట్ర ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య,సీనియర్ నాయకులు తాడంగి కేశవరావు,అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామారావు,బీజేపీ జిల్లా నాయకులు నిమ్మక సింహాచలం,మాజీ కన్వీనర్ సుదర్శన్ రావు,మాజీ సర్పంచ్ శాంతకుమా ర్,జిల్లా-మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్‌లో జరగనున్న జయంతికి



ములగాడలో సన్నాహక సమావేశం

**ములగాడ, పెన్ పవర్, మార్చి 24 :** విశాఖ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి సందర్భంగా నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమానికి ముందుగా సన్నాహక సభను మంగళవారం సాయంత్రం ములగాడ గ్రామం లో నిర్వహించారు. ఈ జయంతి వేడుక లను విశాఖ నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూ పొందించారు.
ఈ సన్నాహక సమావేశానికి జాషువా ఎస్సీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంవహిం చింది. సభకు జాషువా సంఘ ప్రధాన కార్యదర్శి గుమ్మిడి సోమరాజు అధ్యక్షత వహించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, న్యాయ వాది కొప్పుల వెంకట్రావు, అంబేద్కర్ భవన్ అధ్యక్షుడు గోటివాడ నర్సింగరావు, ఉపాధ్య క్షుడు ఆలమండ ప్రసాద్, ఎం.ఈ.ఎఫ్ సభ్యులు ఆశ కిరణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కింతాడ రాజశేఖర్, ఓదిరి జయ కుమార్ తది తరులు పాల్గొన్నారు. జాషువా సంఘం సభ్య లు మరియు స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్య లో హాజరయ్యారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశానికి మార్గదర్శ కమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాబో యే జయంతి వేడుకలను విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.

# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి





కలెక్టర్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, మార్చి 24:** జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంకార్డ్‌పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా గంజాయి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించాలని పేర్కొన్నారు. గంజాయి బారిన పడిన వారికి వైద్య సహాయం, కౌన్సెలింగ్ అందించడంలో ఆరోగ్య శాఖ చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. గంజాయికి బానిసలైన వారికి కేవలం హెచ్చరికలు కాకుండా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని సమాజంలో గౌరవంగా జీవించేందుకు ప్రోత్సహించాలని కలెక్టర్ చెప్పారు. రైతులకు గంజాయి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని, ఇందుకు ప్రభుత్వ పథకాల అనుసంధానం చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.గంజాయి సాగు, రవాణా, విక్రయాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్, ఎక్సైజ్ శాఖలను ఆదేశించారు. గ్రామాల్లో, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. అలాగే డ్రాప్ అవుట్ పిల్లలకు విద్యపై అవగాహన కల్పించి, యువతను వృత్తి విద్య వైపు మళ్లించాలని సూచించారు.మరోవైపు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గంజాయి రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్. నందు, డీఎల్పీఓ పి.ఎస్. కుమార్, పీడీ డ్వామా విద్యసాగర్, పీడీ డీఆర్డీఏ వి. మురళి, డీఈఓ కృష్ణారావు, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పి.బి.కె. పరిమిల, ఎల్‌డీఎం మాతు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయవ్యాధి నివారణా దినోత్సవం జయప్రదం చేయండి

- విద్యార్థులకు ప్రకృతి కార్యశాలలు నిర్వహించడం అవసరం
- పర్యావరణ హితంగా జీవించడానికి అవగాహన అవసరం
- ప్రతి విద్యా సంస్థ హరిత వనం కావాలి
- జెవి రత్నం వ్యవస్థాపక కార్యదర్శి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ







**విశాఖ మార్చ్ 24(పెన్ పవర్)**ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జయప్రదం చేయండి, క్షయ వ్యాధిని పారద్రోలండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నంద్యాల జిల్లా ఎం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్ ఎపి రాష్ట్ర విభాగం జిల్లా సమన్వయ కర్త సి చంద్ర శేఖర్ రెడ్డి అధ్యక్షతన ప్రకృతి కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో చాలా వరకూ క్షయ వ్యాధి నివారింపబడింది అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం చేసిన కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థులకు ప్రకృతి కార్యశాల నిర్వహించడం అవసరం అని, దీని ద్వారా పర్యావరణ హితంగా జీవించడానికి అవగాహన కలుగుతుంది అని వివరించారు. అలాగే ప్రతి విద్యా సంస్థ హరిత వనం కావాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి పశుపక్ష్యాదుల పరిరక్షణ కోసం కృషి చేయాలనే ఆలోచన కలిగించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ కర్త సి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థీ పర్యావరణ హితంగా జీవించడానికి నేషనల్ గ్రీన్ కోర్ అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ జి సి పర్యావరణ పరిరక్షణ కోసం సుషిక్షితులైన సైనికులు గా శిక్షణ ఇవ్వడం జరిగుతోంది అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పార్వతమ్మ ,స్వర్ణ, హరిత, హనుమంతు, ప్రసాదు, రామకృష్ణారెడ్డి, రమణ, మౌలాబి, నాగరాజు పిడి తదితరులు పాల్గొని మాట్లాడారు.
కార్యక్రమంలో ముందుగా గ్రీన్ క్లైమేట్ రత్నం విద్యార్థులు చేత బియ్యం పిండి తో ముగ్గులు వేయించారు. దీని వల్ల చీమలకు, చిన్న చిన్న పక్షులకూ ఆహారం లభిస్తుంది అన్నారు. ఇతర ముగ్గ పిండి ముగ్గులు వేసే వారికి అనారోగ్యం కలిగిస్తుంది అని వివరించారు. అలాగే పశుపక్ష్యాదులకు నీరు, ఆహారం పెట్టె పాత్రలూ, గూళ్ళు తయారు చేయడం మీద శిక్షణ ఇచ్చారు.

## మంత్రి లోకేష్ ని కలిసిన గొంప సురేష్

స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలలో విశాఖ జిల్లా జై యాత యువసేన సంక్షేమ సంఘం



**విశాఖ తూర్పు,పెన్ పవర్,మార్చి 24:** విశాఖ టీడీపీ నగర కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను విశాఖ జిల్లా జై యాత యువసేన సంక్షేమ ఆర్గనైజింగ్ సెక్రటరీ గొంప సురేష్ మర్యాదపూర్కి కలిసి పరిచయం చేసుకున్నారు. విశాఖ జిల్లాశెట్టిబలిజ కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.




# "ఆర్సెలార్‌కి క్రెడిట్ ఎవరిది? బల్క్ డ్రగ్ పార్క్ ఎక్కడ?"

కూటమి ప్రభుత్వంపై అమర్‌నాథ్ విమర్శలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 24 :**రాష్ట్రంలో పరిశ్రమల విషయంలో కూటమి ప్రభుత్వం క్రెడిట్ రాజకీయాలకు పాల్పడుతోంద ని, తాము ప్రారంభించిన ప్రాజెక్టులను కూడా తమవిగా చెప్పుకుంటోందని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శిం చారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన పలు అంశాల పై ప్రభుత్వాన్ని నిలదీశారు.ఆర్సెలార్--మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి రావడానికి పునాది 2022లోనే వైఎస్సార్సీపీ ప్రభుత్వం వేసిందని అమర్‌నాథ్ గుర్తుచేశారు. దావోస్‌లో సీఎం జగ న్ సమక్షంలో ఆదిత్య మిట్టల్‌తో ఒప్పందం కుది రిందని, ఆ తర్వాత నక్కపల్లి ప్రాంతాన్ని కంపెనీ ఎంపిక చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం అదే ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం తమ విజయంగా ప్రచారం చేసుకోవడం విచిత్రమన్నారు.ఇక నక్కపల్లిలో ఏర్పాటు చేయాల్సిన బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టు పరిస్థితి ఏమైందని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా పోటీని తట్టుకుని ఈ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకొచ్చామని, కేం ద్రం నిధులు కూడా కేటాయించిందని తెలిపారు. అయితే భూసేకరణ వివాదాలు, దుష్ప్రచారాల కారణంగా ప్రాజెక్టు నిలిచిపోయిందని ఆరోపించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అమర్‌నాథ్ విమర్శించారు. గత 20 నెలల్లో సుమారు 10 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని, ఉద్యోగ భద్రతపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీల పై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలు పారిపోతున్నాయని, పెట్టుబడులు తగ్గుతున్నాయని కూడా ఆయన ఆరోపించారు. కోకాకోలా, అల్ట్రాటెక్, ఎల్అండ్ టీ వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయిన విష యాన్ని ప్రస్తావిస్తూ, కడపలో జిందాల్ స్టీల్ ప్లాం ట్ కూడా నిలిచిపోవడానికి కారణాలపై ప్రభు త్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో, విశాఖలో ఇనార్బిట్ మాల్ వంటి ప్రాజెక్టులు తమ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమయ్యాయని, ఇప్పుడు వాటిని కూడా తమవిగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం లో విఫలమైతే కనీసం నిరుద్యోగ భృతి ఇవ్వాల ని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యదర్శు లు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సుల పెంపు కోరుతూ విజ్ఞప్తి

ఆర్టీసీ నూతన ఎండిని కోరిన విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ డాక్టర్ సియ్యారి దొన్ను దొర



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, మార్చి 24:**గిరిజన ప్రాంతాల్లో రవాణా సదుపాయాలను మెరుగుపరచేందుకు ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని విజయనగరం జోన్ చైర్మన్ డాక్టర్ సియ్యారి దొన్ను దొర విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) నూతన మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ ఎన్. బాలసుబ్రమణ్యంను మంగళవారం విజయవాడలోని కేంద్ర కార్యాలయంలో కలిసి ఈ మేరకు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో రహదారి సదుపాయాలు మెరుగుపడినప్పటికీ, తగినంత బస్సు సర్వీసులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా బస్ సర్వీస్ లేని గ్రామాలకు తక్షణమే బస్సులు మంజూరు చేయాలని కోరారు.విజయనగరం జోన్ పరిధిలో ఆర్టీసీ ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అంశాలపై ఎండీతో చర్చించిన ఆయన, ప్రముఖ పర్యాటక కేంద్రం అయిన అరకు నియోజకవర్గంలోని బస్ స్టేషన్ ఆధునికీకరణకు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళల కోసం అమలు చేస్తున్న 'శ్రీ శక్తి' ఉచిత బస్సు పథకం గిరిజన ప్రాంతాల్లో సక్రమంగా అందుబాటులోకి రావాలంటే బస్సుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. వివిధ మండలాలకు అవసరమైన బస్సుల వివరాలతో కూడిన నివేదికను ఎండీకి సమర్పించారు.దీనిపై ఎన్. బాలసుబ్రమణ్యం సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు

# హెల్మెట్, లైసెన్స్ లేకుంటే కఠిన చర్యలు

- జీకే వీధి సీఐ సుధాకర్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 25:** మండలంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జీకే వీధి సీఐ సుధాకర్ హెచ్చరించారు. నిరంతర వాహనాల తనిఖీలలో భాగంగా ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.పూర్తి పత్రాలు లేని వాహనదారులపై ఆన్‌లైన్ ద్వారా చలానాలు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. మండలంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు అవగాహన కల్పించేందుకు కౌన్సెలింగ్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా యువత తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ వహించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సీఐ సుధాకర్ తెలిపారు.

# మార్చి 29తో ధాన్యం కొనుగోలు కేంద్రాల మూసివేత

- జాయింట్ కలెక్టర్ సి.ఎస్వంత్ కుమార్ రెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 24:** పార్వతీపురం మన్యం జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని జాయింట్ కలెక్టర్ సి.ఎస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న అన్ని రైతు సేవా కేంద్రాలను ఈ నెల 29వ తేదీ సాయంత్రంతో మూసివేయనున్నట్లు జెసి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 281 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం భారీ ఎత్తున ధాన్యం సేకరించింది. ఇప్పటివరకు మొత్తం 2.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, లక్ష్యానికి అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేసి. నేరుగా రైతుల ఖాతాల్లోకే నగదు ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో జిల్లా యంత్రాంగం పారదర్శకతను పాటించింది. మొత్తం చెల్లింపులు: రూ. 617 కోట్లు. లబ్ధి పొందిన రైతులు: 42,309 మందికి ఈ మొత్తాన్ని ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే జమ చేయడం జరిగింది. రైతులకు తుది అవకాశం ఖరీఫ్ పంటకు సంబంధించిన ధాన్యం ఇంకా ఎవరైనా రైతుల వద్ద మిగిలి ఉన్నట్లయితే, వారు వెంటనే స్పందించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్చి 29 గడువు లోపల సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధరను పొందవలని, గడువు ముగిసిన తర్వాత కొనుగోలు కేంద్రాలు పనిచేయవని స్పష్టం చేశారు.

# సృష్టి క్షేత్రం నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు...



- కడుతున్న తీరు వివాదాస్పదం...
- ఎవరి అనుమతితో పెద్ద చెరువులో నిర్మాణాలు చేపట్టారు
- మీ సొంత స్థలంలో కడితే మాకు అభ్యంతరం లేదు
- ఆయకట్టు రైతులతోనైనా మాట్లాడారా?
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోం
- స్పీకర్ తీరుపై మాజీ ఎమ్మెల్యే గణేష్ ఫైర్

**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 24 ) :**నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్దచెరువులో సృష్టి క్షేత్రం నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, కడుతున్న తీరు వివాదాస్పదమని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం పెదబొడ్డేపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పెద్దచెరువు ఆయకట్టు రైతులు పెద్ద చెరువులో ఏకపక్షంగా నిర్మాణాలు చేస్తున్నారని, అధికారులు స్పందించడం లేదని, మీరైనా న్యాయం చేయాలని తనకు వినతిపత్రం ఇచ్చినట్లు గణేష్ తెలిపారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో వచ్చిన గంటలోనే మేము కోర్టుకు వెళుతున్నట్లు స్పీకర్ పిఏ మెసేజ్లు పెట్టడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారందరి పైన గంటల వ్యవధిలోనే అధికారుల దాడులు జరిగాయని ఫోటోలుతో వివరించారు. అయితే తాము ప్రజలకు వివరణ ఇవ్వాలని ఈ మీడియా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అసలు ఎవరి అనుమతితో ఇరిగేషన్ చెరువు పై నిర్మాణాలు చేపట్టారని ప్రశ్నించారు. మీ సొంత స్థలంలో ఎన్ని అడుగుల విగ్రహాలు పెట్టుకున్న తమకు అభ్యంతరం లేదని, సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందించే పెద్దచెరువుపై, ఇంత భారీ ప్రాజెక్టు నిర్మాణం చేయాలనుకున్నప్పుడు ఎవరి అనుమతి తీసుకున్నారని నిలదీశారు. ఆయా శాఖల అనుమతి గాని, ఆయకట్టు రైతులతో చర్చించడం గాని, నర్సీపట్నంలో అఖిలపక్ష పార్టీలతో సమావేశం గాని నిర్వహించారా అని ప్రశ్నించారు. నాతవరం మండలం గుమ్మడికొండలో నల్లమారమ్మ గుడి నిర్మాణాన్ని అడ్డుకున్నప్పుడు దైవత్వం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. తన సొంత గ్రామం బాపిరాజు కొత్తపల్లి చెరువులో విగ్రహం పెట్టడానికి నిర్ణయించి, పంచాయతీ తీర్మానం తీసుకుని, పంచాయతీలో అన్ని పార్టీల నాయకులతో సంప్రదించి, గ్రామ పెద్దలతో మాట్లాడి, అప్పుడు నిర్మాణం చేపట్టానని గుర్తు చేశారు. పక్క జిల్లా అల్లిపూడి నుండి వచ్చిన మీరు, నన్ను నాన్ లోకల్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. పక్క జిల్లా నుండి వచ్చి లేటరైట్ లో కోట్లు దోపిడీ చేస్తున్నారని, రోలుగుంట మండలంలో నల్లరాయి క్వారీలపై ఏపి టాక్స్ వసూలు చేస్తున్నారని విమర్శించారు. నర్సీపట్నంపై విషం కక్కుతున్నామని తమపై పదేపదే విమర్శలు చేసే బదులు, న్యాయబద్ధంగా తగిన అనుమతులతో అభివృద్ధి పనులు చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. తమ సొంత జాగీరులా, అడ్డగోలుగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మాజీ వైస్ ఛైర్మన్ కోనేటి రామకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏకా శివప్రసాద్, మాజీ కౌన్సిలర్ బుల్లిదొర పాల్గొన్నారు.

# హుకుంపేట పంచాయతీలో మంచినీటి కష్టాలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటాం.

హుకుంపేట సర్పంచ్ సమ్మెడ వెంకట పూర్ణిమ.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 24:** హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులతో బోర్లు మరియు పైపులైన్లు రిపేర్లు మరియు కొత్త లైన్లు వేస్తున్నామని సర్పంచ్ సమ్మెడ వెంకట పూర్ణిమ అన్నారు అలాగే హుకుంపేటలో శతకం పట్టు వీధిలో దాదాపు ప్రతి వీధికి పైపులైను వేసినట్టు ఆమె తెలిపారు మంచినీటికి పది మీటర్లు కూడా నడిచే అవసరం ఉండదని ఈ సందర్భంగా ఆమె అన్నారు నేను ఆడబిడ్డనని మంచినీటి కష్టాల్ని చిన్ననాటి నుండి అనుభవించాలని దాదాపు కిలోమీటర్ దూరం మంచినీళ్ళను మోసానని అలాంటి దుస్థితి ఏ ఆడబిడ్డకు ఉండకూడదు అనే ఉద్దేశంతో మంచినీటిపై సమర శంఖం మోగించామని తద్వారా మంచినీటి కరువు ఉండదని ఆమె తెలియజేశారు. ఇంకా పంచాయితీలో అనేక చోట్ల మరమతులకు గురి అయిన మంచినీటి బావులు బోర్లు మోటార్లు రిపేరు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆమె అన్నారు 15వ సంఘం పంచాయతీ నిధులతో మంచినీటిపై క్షేత్రస్థాయిలో ఖర్చు చేసి వాటన్నిటిని తిరిగి వాడుకులోకి వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. హుకుంపేట శతకం పట్టు వీధిలో మంచినీరు బోర్లను మరమ్మతులు చేసి పైపుల ద్వారా ఇళ్లకు మంచినీరు చేరవేసే కార్యక్రమాన్ని ప్రారంభించామని దాని ద్వారా శతకం పట్టు వీధిలో మంచినీటి కరువుని నివారించామని ప్రజల మొహంలో చిరునవ్వును. చూస్తే చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట పూర్ణిమ మరియు వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రాజెక్టుల భూసేకరణను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరంటౌన్, పెన్ పవర్, మార్చి 24**: విజయనగరం జిల్లాలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబందించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

తోటపల్లి బారేజ్ , తారకరామ తీర్ధసాగర్ ప్రాజెక్టులు, బాబూ జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్, జాతీయ రహదారి 516(బి), కుర్ధారోడ్-విజయనగరం మూడో రైల్వే లైన్, విజయనగరం-సంబల్‌పూర్ 3వ రైల్వేలైన్, కొత్తవలస-విజయనగరం నాలుగో రైల్వేలైన్ తదితర ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్షించారు. అలాగే ఒబెరాయ్ హొటల్స్, మేఫైర్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ కు తదితర అంశాలపైనా ఆరా తీశారు. వీటన్నిటినీ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టుల వారీగా పనుల ప్రస్తుత పరిస్థితిని సమీక్ష చేశారు. వివిధ దశలలో గల భూ సేకరణ ప్రక్రియలను నిర్ణీత గడువు లోగా పూర్తిచేసి, ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను సంబంధిత సంస్థ లకు వారం రోజులలోగా అప్పగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవార్డ్ కు సిద్ధంగా ఉన్నవాటికి అవార్డ్స్ పాస్ చేయాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో భూసేకరణ పనులన్నింటికి సకాలంలో పూర్తి చేయాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్ఓ సిహెచ్. సత్తిబాబు, ఆర్‌డిఓలు, ఆర్ అండ్ బి ఈ ఈ, ఇరిగేషన్, జాతీయ రహదారులు, రైల్వే అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఎల్ఏ యూనిట్ల డిటిలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి పరీక్షలు తప్పనిసరి గా చేయాలి.



ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి.

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 24.**ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో గిరి ప్రజలు వినియోగిస్తున్న త్రాగునీరు నాణ్యతను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పరీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చింతపల్లి ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆర్డబ్ల్యుఎస్ అధికారులు త్రాగునీరు నాణ్యత పరీక్షించే విధానంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మొదటగా త్రాగునీరు నాణ్యతను పరీక్షించే పద్ధతులను ఆర్డబ్ల్యుఎస్ ల్యాబ్ సిబ్బంది క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రజలకు అందుబాటులోనున్న మంచినీటి పథకాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గుర్తించాలన్నారు. చేతిపంపులు, గ్రావిటీ పథకాలు, రక్షిత మంచినీటి పథకాలు బావులలో నీళ్ల నాణ్యత ఏ విధంగా ఉందనేది పరీక్షించాలన్నారు. నాణ్యత పరీక్షలో సత్ఫలితాలు వస్తేనే ప్రజలు ఆ నీటిని వినియోగించేందుకు అనుమతించాలన్నారు. త్రాగునీటి పథకాల పరీక్షల్లో ఫలితాలు ఆమోదయ యోగ్యంగా రాకపోతే ప్రజలు వాటిని వినియోగించడానికి అనుమతి ఇవ్వకూడదు అన్నారు. త్రాగునీరు కలుషితమైతే ప్రజలు అనారోగ్యానికి గురవుతారని వేసవి కాలం సమీపించడంతో ఎక్కడా నీటి ఎద్దడి కలుగకుండా ప్రత్యేక కార్యాచరణ లు రూపొందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మరమ్మత్తులకు గురైన మంచినీటి పథకాలు చేతిపంపులను వెంటనే బాగు చేసి ప్రజలకు నీరును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ఈ గడుతూరి స్వర్ణలత డిప్యూటీ ఎంపీడీవో బిఏబిఎల్ మూర్తి పాల్గొన్నారు.

# రంగోత్సవ జాతీయ పోటీల్లో ఏబీఎస్ విద్యార్థుల

- కళా ప్రతిభకు కీర్తి పతాక విజయాలు



**విశాఖ, పెన్ పవర్, మార్చి 24 :** జీవీఎంసీ 85 వ వార్డు పరిధిలోని గొన్నవాని పాలెం ప్రాంతంలో ఉన్న ఏబీఎస్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో విశేష ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందా రు. ముంబైలో నిర్వహించిన 'రంగోత్సవ' జాతీ య చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న ఈ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు.

మొత్తం 136 మంది విద్యార్థులు పతకాలు అందుకోగా, అందులో 42 మంది బంగారు పతకాలు, 23 మంది రజత పతకాలు, 71 మంది కాంస్య పతకాలు సాధించడం విశేషం. విద్యార్థుల ఈ విజయంతో పాఠశాల పేరు మరింత ప్రఖ్యాతి గడించింది.

ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పతక విజేతలను పాఠశాల వ్యవస్థాపకులు పి.ఎం. కొండయ్య, ప్రిన్సిపల్ యు. పద్మజ, డైరెక్టర్ యు. దీపక్ అభినందించారు. అలాగే చిత్రకళ ఉపా ధ్యాయుడు నాయన సురేష్ కృషిని ప్రశంసిం చారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు ఈ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి గుడి చుట్టూ నిఘానేత్రం

- 8 సీసీ కెమెరాలు ఏర్పాటు
- ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- ఆర్థిక సాయం అందించిన నర్సీపట్నం లారీ యూనియన్



**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 24) :**నర్సీపట్నం పెద్దచెరువు వద్ద వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి గుడి చుట్టూ ఎనిమిది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ గఫూర్ మీడియాకు తెలిపారు. వీటిని మంగళవారం ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు లాంచనంగా ప్రారంభించారని తెలిపారు. 60 వేల రూపాయలు విలువ చేసే సీసీ కెమెరాలకు నర్సీపట్నం లారీ యూనియన్ వారు ఆర్థికంగా సహకరించారని తెలిపారు. రానున్న మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర సందర్భంగా లక్షలాదిగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండడంతో, రద్దీ నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రేవతమ్మ, పట్టణ ప్రముఖులు జాలుమూరి జోగారావు, నేరెళ్ళ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

